# ఆదిలాబాద్ వార్త



అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

సోమవారం 24, జులై 2023 8 పేజీలు


## డబుల్ బెడ్‌రూమ్‌లలో మౌళిక వసతులు కల్పించాలి



ఖానాపూర్, ప్రభాతవార్త :
ఖానాపూర్ పట్టణంలో లక్కీడ్రా ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారుల పేర్లలో కూడా అవకతవకలు ఉన్నాయని లక్కీడ్రాలో వచ్చిన పేర్లు ఇప్పుడు ఇచ్చిన లిస్టులో కనబడలేదని అలాగే ఆగమేఘాల మీద నిరుపేదలను ఆగం చేస్తూ మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోకుండా ఇండ్లు అప్పగించారు. కనీసం



## విద్యుత్‌తో..... జాగ్రత్త

వివరాలు 2 లో..



### వానకాలంలో అప్రమత్తతే రక్ష

బోథ్,ప్రభాతవార్త: వెలుగులు విరజిమ్మే విద్యుత్తే.. ప్రాణాలు తీసే యమపాశంగా మారుతున్నాయి.గత వారం రోజుల నుంచి తెలంగాణ రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాజెక్టులు, చెరువులు, వాగులు, పిల్ల కాల్వలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఇదే తరుణంలో భారీ వర్షాల కారణంగా ఎక్కడి పడితే అక్కడ విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు నేలకొరుగుతున్నాయి.సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం, సొంతంగా మరమ్మతులు తదితర కారణాలతో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. వ్యవసాయ మోటార్ల వద్ద రైతులు సరైన జాగ్రత్తలు పాటించకపోవడంతో తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారు. విద్యుత్ విషయంలో కనీస అవగాహన ఉండి, అప్రమత్తంగా ఉంటే విద్యుత్ ప్రమాదాలను నివారించవచ్చని, విద్యుత్ మోటార్ల వద్ద కనీస జాగ్రత్తలు పాటించాలని విద్యుత్ అధికారులు చెబుతున్నారు. ముందస్తు జాగ్రత్తలతో ప్రమాదాలను నివారించవచ్చు. రోడ్లపై ఉన్న కరెంట్ స్తంభాలు నీటిలో మునిగి ఉన్న కారణంగా స్తంభానికి విద్యుత్ సరఫరా అయ్యే అవకాశం ఉంటుంది. కనుక రోడ్డు పై ఉన్న కరెంట్ స్తంభాల వైపు వెళ్లకుండా ఉంటే మంచిది. రేకులతో నిర్మించిన ఇంటితో జాగ్రత్తగా మెలగాలి. ఇండ్లలో ఉన్న విద్యుత్ మోటార్ సైతం జాగ్రత్తలు పాటించాలి, తడిచేతులతో కరెంట్‌కు సంబంధించిన వాటిని తాగకుండా ఉండడం మంచిది.



## పొంగిపొర్లుతున్న... వాగులు నదులు

వివరాలు 2 లో..



- ఉగ్రరూపం దాల్చిన పెన్‌గంగా,
- భారీ వర్షాలతో అతలాకుతలమైన ఉమ్మడి ఆదిలాబాద్
- ఎగువన కురుస్తున్న వర్షాలతో నిండుకుండల్లా జలాశయాలు
- చాలా ప్రాంతాల్లో వాగులు పొంగడంతో రాకపోకలకు అంతరాయం

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :
నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పెన్‌గంగా ఉగ్రరూపం దాల్చింది.

## పోషకాల గని బోడ కాకరకాయ

బోడకాకర కాయతో భలే ప్రయోజనాలు ఎన్నో వ్యాధులకు చెక్



2లో...

- ▸▸ మటన్, చికెన్ దండగ... బోడ కాకరకాయ ఉండగా
- ▸▸ చికెన్ కంటే అధిక ధరకు అమ్ముడుపోతున్న బోడ కాకరకాయ

నస్పూర్, ప్రభాతవార్త
కూరగాయ పంటల్లో విశిష్ట ఔషధ గుణాలు, పోషక విలువలు కలిగిన కూరగాయ బోడకాకర అడవులు, తుప్పల్లో సహజసిద్దంగా పెరిగే బోడ కాకరకాయ పోషకాల గని అని అనడంలో అతిశయోక్తి లేదు. బోడ కాకరనే అడవి కాకర, ఆగాకర అనే పేర్లతో కూడా పిలుస్తుంటారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎంతో ముఖ్యం శరీరంలో సరైన రోగ నిరోధక శక్తిని పెంపొందింపజేసే ఆహారాల వైపు మొగ్గు చూపుతున్నారు. శరీరంలో రోగ నిరోధక శక్తి పెంపొందించే కూరగాయలలో బోడ కాకరకాయ ఒకటి. కురగాయలు అన్ని వేళలా దొరుకుతాయి. కానీ బోడ కాకరకాయ మాత్రం అన్ని సమయాల్లో దొరకదు. బీడు భూముల్లో పర్వత ప్రాంతాల్లో తొలకరి వర్షాలు కురిసినప్పుడు బోడకాకర మొలకెత్తి ఆగస్టు నుంచి అక్టోబర్ వరకు లభిస్తుంటాయి. వర్షాకాలంలో అటవీ ప్రాంతంలో పండే ఈ బోడ కాకరకాయకి మార్కెట్లో ఎంతో డిమాండ్ ఉంది. ప్రస్తుతం కొంతమంది ఔత్సాహిక రైతులు బోడ కాకరకాయ పంట సాగు చేస్తూ లాభాలు పొందుతున్నారు.

## నడ్డి విరిగితేనే స్పందిస్తారా..?

2 లో..



- తహసిల్దార్ కార్యాలయం రోడ్డుపైనే.. స్పందించని ఎంపిపి, జడ్పిటిసి, అధికారులు
- ఆధార్ సెంటర్ ఆపరేటర్ ప్రమాదానికి గురై మంచానపడ్డ కనికరం లేదా..?
- వెంటనే సమస్య పరిష్కరించకుంటే ప్రజాప్రతినిధుల ఇండ్లను ముట్టడిస్తాం
- ప్రతిపక్ష నాయకుల హెచ్చరిక

కుభీర్, ప్రభాతవార్త :
మండల కేంద్రమైన కుభీర్‌లోని తహసిల్దార్, అంగన్‌వాడీ, ప్రైమరీ స్కూల్, రైతు వేదిక, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలకు వెళ్లే రోడ్డు నడవడానికి వీలులేకుండా మారింది. ఈ రోడ్డు గుండా నడవాలంటే విద్యార్థులు, ఉపాధ్యాయులు, రైతులు, పలువురు అధికారులు జంకుతున్నారు. గత పక్షం రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు ప్రభుత్వం పాఠశాలలకు మూడు రోజులు సెలవులు ప్రకటించింది.

